RNI NO:APTEL /2023/90201

POST REGD NO :NSV/15/2026-28

రాజధాని

తెలుగు దినపత్రిక

వాయిస్

web : www.rajadhanivoice.in

rajadhanivoicedaily@gmail.com

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 351 | 11 బుధవారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

అర్నబ్, మురసు తుపాన్లతో 4.61 లక్షల హెక్టార్లలో పంట నష్టం

- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు




అమరావతి, రాజధాని వాయిస్: అర్నబ్, మురసు తుపాన్ల ప్రభావంతో రాష్ట్రంలో 4.61 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 'అర్నబ్ తుపాను ప్రభావంతో 15 జిల్లాల్లో 5.23 లక్షల మంది రైతులకు సంబంధించిన 3.28 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలోని పంటలు దెబ్బతిన్నాయి. రూ.2,393 కోట్ల విలువైన 9.79 లక్షల టన్నుల పంట ఉత్పత్తికి నష్టం వాటిల్లింది. రూ.815.57 కోట్లు పెట్టుబడి సాయంగా చెల్లించాల్సి ఉంటుందని అంచనా. 1,310 గ్రామాల్లోని 58,990 మంది రైతులకు చెందిన 23,211 హెక్టార్ల ఉద్యాన పంటలకు నష్టం జరిగింది' అని ఓ ప్రకటనలో వివరించారు. 'మురసు తుపాను వల్ల 9 జిల్లాల్లో 1.33 లక్షల హెక్టార్లలో 1.86 లక్షల మంది రైతులు సాగు చేసిన పంటలు దెబ్బతిన్నాయి. రూ.816 కోట్ల విలువైన 3.38 లక్షల టన్నుల విలువైన పంట ఉత్పత్తికి నష్టం జరిగింది. ఎస్డీఆర్ఎఫ్ కింద రూ.321.64 కోట్లు పెట్టుబడి సాయం అందించాల్సి ఉంటుందని అంచనా వేశాం. 8 జిల్లాల్లోని 530 గ్రామాల్లో 6,748 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నష్టాల్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, గణన త్వరగా పూర్తి చేయాలి' అని మంత్రి సూచించారు.

భారీ పెట్టుబడులకు కేబినెట్ పచ్చజెండా

- ఐటీ, కృత్రిమ మేధ, రోబోటిక్స్ విధానాలకు ఆమోదం
- భీమిలిలో రూ.31,387 కోట్లతో ఏఐ డేటా కేంద్రం
- తిరుపతిలో డిక్సన్ సంస్థకు భూ కేటాయింపు
- కొత్త పరిశ్రమలతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు

అమరావతి, రాజధాని వాయిస్: రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దారులు తెరవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఈ భేటీలో 34 అజెండా అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఐటీ, కృత్రిమ మేధ, రోబోటిక్స్, సెమీకండక్టర్ రంగాలకు సంబంధించి మూడు కీలక విధాన నిర్ణయాలు తీసుకున్నారు. విద్యుత్తు, హరిత ఇంధనం, పట్టణాభివృద్ధి, పోలీసు వ్యవస్థలోనూ పలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో డేటా కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు, పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు ఈ సమావేశంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 2026--31 కాలానికి సంబంధించిన యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, విస్తరిత వాస్తవికత విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2026--2036 రోబోటిక్స్, భౌతిక కృత్రిమ మేధ విధానానికీ పచ్చజెండా ఊపింది. సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ విధానం 4.0లో సవరణలకు అనుమతించింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఈ-ప్యాక్ డేటా సెంటర్ సొల్యూషన్స్ సంస్థ మాడ్యులర్ పరికరాల తయారీ కేంద్రం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. రూ.570.20 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా 2,565 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అదానీ క్లౌడ్ హబ్ ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష నివేదికను కూడా పరిశీలించింది. తిరుపతి జిల్లా నాయుడుపేటలో కార్బన్ కాస్మో సంస్థ రూ.4,000.20 కోట్ల పెట్టుబడితో ఎల్ఎఫ్పీ ప్రీకర్సర్, క్యాథోడ్ పదార్థాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పరిశ్రమ ద్వారా 700 మందికి ఉపాధి లభించనుంది. తిరుపతిలో డిక్సన్ సంస్థ రూ.700 కోట్ల పెట్టుబడితో ▶▶2



పట్టాదారు పాసుపుస్తకం కోసం రూ.10 వేలు లంచం

ఏసీబీ వలలో డిప్యూటీ తహశీల్దార్
జి.కొండూరు కార్యాలయంలో అధికారుల దాడులు
రైతును డబ్బులు డిమాండ్ చేసిన విజయ్‌కుమార్
లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత



ఎన్టీఆర్ జిల్లా, రాజధాని వాయిస్: పట్టాదారు పాసుపుస్తకం జారీ చేసేందుకు రైతు నుంచి రూ.10 వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ తహశీల్దార్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు తహశీల్దార్ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న పి. విజయ్‌కుమార్ రైతు నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల ప్రకారం రైతు నజరేశ్వరరావుకు పట్టాదారు పాసుపుస్తకం జారీ చేయాల్సి ఉంది. ఈ పనిని పూర్తి చేసేందుకు డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్ రూ.10 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయంలో తన పని చేయించుకునేందుకు డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి రావడంతో రైతు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. జరిగిన విషయాన్ని వివరించి అధికారులకు ఫిర్యాదు చేశారు. రైతు ఫిర్యాదుతో స్పందించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టారు. లంచం తీసుకునే సమయంలో డిప్యూటీ తహశీల్దార్‌ను పట్టుకునేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా జి.కొండూరు తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. రైతు నుంచి విజయ్‌కుమార్ రూ.10 వేలు తీసుకుంటున్న సమయంలో అధికారులు అక్కడికి చేరుకుని ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ సేవలు పొందేందుకు వచ్చే రైతులు, సామాన్య ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేయడం చట్టవిరుద్ధమని అధికారులు పలుమార్లు హెచ్చరిస్తున్నప్పటికీ ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు కీలకమైన పత్రాలు కావడంతో వాటి జారీ ప్రక్రియలో జాప్యం లేదా అక్రమ డిమాండ్లు ఎదురైతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఘటనలో రైతు ఫిర్యాదు చేయడంతో ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టారు. డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు తదుపరి విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. లంచం తీసుకున్నట్లు ఆరోపణలకు సంబంధించి ఆధారాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి పాల్పడే అధికారులపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని ఏసీబీ చర్యలు మరోసారి గుర్తుచేస్తున్నాయి.

తండ్రికి వాటాగా పంచిన తాత ఆస్తిపై మనవడికి జన్మతఃహక్కు ఉండదు

హిందూ వారసత్వ వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు

దిల్లీ : తాత తన ఆస్తిని పిల్లలకు పంచిన తర్వాత ఆ ఆస్తిపై సర్వహక్కులు వారికే లభిస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. తండ్రికి అలా లభించిన ఆ ఆస్తిపై మనవడికి జన్మతఃహక్కు ఉండదని జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్, జస్టిస్ సునీతా అగర్వాల్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. హిందూ వారసత్వ చట్టం-1956లోని సెక్షన్ 8ని ఉటంకించింది. ఈ చట్టంలోని సెక్షన్ 6, 29(ఎ).. తాత ఆస్తిని కోరుతూ మనవడు దాఖలు చేసిన ప్రస్తుత వ్యాజ్యానికి వర్తించవని స్పష్టం చేసింది. అవిభాజ్య హిందూ కుటుంబ ఆస్తులపై వీలునామా రాయకుండా యజమాని మరణించిన సందర్భాల్లో తలెత్తే వివాదాలు ప్రస్తుత వ్యాజ్యానికి భిన్నమైనవని అభిప్రాయపడింది. పిటిషనర్ కేసులో మద్రాస్ హైకోర్టు వెలువరించిన నిర్ణయంతో ఏకీభవించింది. తన తండ్రి విక్రయించిన ఆ ఆస్తిలో వాటా కావాలంటూ తల్లి సంరక్షణలో ఉన్న మైనర్ కుమారుడు దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. 1993లో ఎన్.రామకృష్ణన్(తాత) ఉమ్మడి ఆస్తిని తన పిల్లలకు పంపిణీ చేశారు. అప్పటికి పిటిషనర్ ఇంకా జన్మించలేదు. ఈ ఆస్తిలోని కొంత భూమిని పిటిషనర్ తండ్రి 1997లో విక్రయించారు. ఆయన 2024 వరకూ జీవించి ఉన్నారు. తాత ఆస్తుల పంపిణీ తీరును కానీ, తండ్రి విక్రయాన్ని కానీ పిటిషనర్ సవాల్ చేయకపోవడాన్ని న్యాయస్థానం ప్రస్తావించింది. 1997లో భూమి విక్రయం తర్వాతే వ్యాజ్యం దాఖలైన విషయాన్ని గుర్తు చేస్తూ...తన వాటాలో లభించిన ఆస్తిని విక్రయించే హక్కు పిటిషనర్ తండ్రికి ఉంటుందని తేల్చిచెప్పింది. తాత వాటాలు పంచిన తర్వాత మనవడికి ఆ ఆస్తిపై జన్మతఃహక్కు ఉండదని పేర్కొంది.



తెలుగు సాహిత్యానికి వెలుగుబాట చూపిన మహనీయుడు సి.పి. బ్రౌన్: మంత్రి దుర్గేష్



అమరావతి, రాజధాని వాయిస్ నవంబర్ 10 : తెలుగు సాహిత్య వికాసానికి విశేష సేవలు అందించిన సి.పి. బ్రౌన్ జయంతి సందర్భంగా రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులు అర్పించారు. విదేశీయుడైన ప్పటికీ తెలుగును ఎంతో ప్రేమించి, భాషాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా బ్రౌన్‌ను కొనియాడారు. తెలుగు భాషకు, సాహిత్యా నికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో బ్రౌన్ స్థానం ప్రత్యేకమైనదని తెలిపారు. తెలుగు భాషా వికాసానికి బ్రౌన్ చేసిన కృషి తరతరాలకు ▶▶2

ప్రైవేట్ బస్సుల్లో అధిక ఛార్జీల వసూలుపై తగిన ఉత్తర్వులివ్వండి

అమరావతి, రాజధాని వాయిస్: పండగలు, వారాంతాల్లో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు అసాధారణ రీతిలో ఛార్జీలు వసూలు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిల్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. పిటిషనర్ ఈ వ్యవహారంపై ఇచ్చిన వినతిని పరిగణనలోకి తీసుకొని రెండు నెలల్లోగా తగిన రాతపూర్వక ఉత్తర్వులు జారీ చేయాలని రవాణాశాఖ కమిషనర్‌ను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల దోపిడీని అరికట్టాలని, కనిష్ఠ-గరిష్ఠ టికెట్ ధరలను నిర్ణయించేలా రవాణాశాఖను ఆదేశించాలని కోరుతూ విజయవాడకు చెందిన చిట్టినేని సాంబశివరావు హైకోర్టులో పిల్ వేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది తాండవ యోగేష్ వాదనలు వినిపిస్తూ.. అధిక ఛార్జీల కట్టడికి చర్యలు తీసుకోవాలని జులైలో అధికారులకు వినతి సమర్పించినా ఎలాంటి చర్యలు లేవన్నారు.



వైకాపా నేత మేకపాటి రాజగోపాల్‌రెడ్డిపై మోసం కేసు



నెల్లూరు, రాజధాని వాయిస్: : : సంతకాలు ఫోర్జరీ చేసి తమ భూములను సెక్యూరిటీగా చూపిస్తూ రూ.147.79 కోట్ల రుణం పొందారని బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి వైకాపా ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిపై పొదలకూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. గత నెల 30న కేసు నమోదు చేయగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సురేంద్రనాథ్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి బంధువులు. సురేంద్రనాథ్‌రెడ్డికి విశాఖపట్నం పరవాడ మండలం లంకెలపాలెంలో సర్వే నంబరు 174/3బీ1లో 2.89 ఎకరాల భూమి ఉంది.రాజగోపాల్‌రెడ్డి ఈ ఆస్తిపత్రాలను దొంగిలించి తమ గుర్తింపు కార్డులు, ఫోర్జరీ సంతకాలతో నెల్లూరు ట్రంక్‌రోడ్డులోని బ్యాంకులో మిత్రా వీడీబీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట రూ.147.79 కోట్ల రుణం పొందారని సురేంద్రనాథ్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఆస్తిపత్రం చోరీకి గురైందని బెంగళూరు సిటీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు 2016లో ఫిర్యాదు చేసినట్లు అందులో పేర్కొన్నారు. 2016 నవంబరు 29న పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాజగోపాల్‌రెడ్డి ఈ పత్రాలు తాకట్టు పెట్టినట్లు గుర్తించానన్నారు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్లలో ఫొటోలు, సంతకాలు, వేలిముద్రలు ఫోర్జరీ చేశారని, చెల్లుబాటయ్యే జీపీఏ వివరాలు లేవని, చిరునామాల్లో తేడాలు ఉన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ తాకట్టు పత్రాన్ని ఆధారం చేసుకుని సదరు కంపెనీ అనకాపల్లి కోర్టులో కేసు వేసిందని.. దీనివల్ల తన ఆస్తి హక్కులకు భంగం వాటిల్లుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి, ఒరిజినల్ బ్యాంకు, రిజిస్ట్రేషన్ రికార్డులను స్వాధీనం చేసుకోవాలని, సంతకాలు, బయోమెట్రిక్స్‌పై ఫోరెన్సిక్ పరీక్ష జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో అక్టోబరు 30న పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ1గా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఏ2గా మేకపాటి శ్రీదేవి, ఏ3గా మేకపాటి అభిషేక్‌రెడ్డి, ఏ4గా మేకపాటి అభినవ్‌రెడ్డి, ఏ5 పావకన్ను ప్రభాకర్‌రెడ్డి, ఏ6 ఎ.రఘునాథన్ (ఇండియన్ బ్యాంకు అధికారి)లను చేర్చారు. రాజగోపాల్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి బంధువులు కావడం గమనార్హం.

శ్రీకాకుళంలో కూటమి విజేతలకు రామ్మోహన్ నాయుడు అభినందనలు

ప్రజాసదన్‌లో విజేతలతో కేంద్ర మంత్రి ప్రత్యేక సమావేశం
జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమికి ఘన విజయం
ప్రజల నమ్మకానికి ఫలితాలే నిదర్శనమని వ్యాఖ్య
అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



శ్రీకాకుళం, రాజధాని వాయిస్: : ఇటీవల జరిగిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రజాప్రతినిధులను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. శ్రీకాకుళంలోని ప్రజాసదన్‌లో నిర్వహించిన సమావేశంలో విజయం సాధించిన ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులను ఆయన కలుసుకున్నారు. ఎన్నికల్లో సాధించిన విజయంపై వారిని అభినందిస్తూ, ప్రజల మద్దతుతో స్థానిక సంస్థల్లో కూటమి మరింత బలోపేతమైందని పేర్కొన్నారు. తాజా ఎన్నికల ఫలితాలతో శ్రీకాకుళం జిల్లాలో కూటమి బలం మరింత పెరిగిందని రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. ప్రజలు కూటమిపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయాలు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయడం వల్లే ఆశించిన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై పనిచేయడం విజయా నికి దోహదపడిందని వివరించారు. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతిని ధులపై ఇకపై మరింత బాధ్యత పెరిగిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని సూచించారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని, ప్రజలకు అందుబాటు లో ఉంటూ వారి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల విజయం కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, అదే సమయంలో ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇదే ఐక్యతను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులు సమర్థంగా పనిచేస్తే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలుగు సాహిత్యానికి వెలుగుబాట చూపిన మహనీయుడు సి.పి. బ్రౌన్: మంత్రి దుర్గేష్

స్ఫూర్తిదాయకమని మంత్రి అన్నారు. తెలుగులోని పద సంపదను సేకరించి, భాషకు క్రమబద్ధమైన రూపాన్ని అందించేందుకు ఆయన విశేషంగా శ్రమించారని గుర్తుచేశారు. తెలుగు భాషపై విదేశీయు డిగా వచ్చిన ఆసక్తిని జీవితకాల సేవగా మార్చుకున్న ఆయన కృషి అసాధారణమని పేర్కొన్నారు. భాషపై ప్రేమకు ప్రాంతం, దేశం, జన్మస్థలం అడ్డంకులు కావని బ్రౌన్ జీవితం నిరూపిస్తోందని అభిప్రాయపడ్డారు. తెలుగు భాషకు తొలి ప్రామాణిక నిఘంటువును రూపొందించడంలో సి.పి. బ్రౌన్ కీలక పాత్ర పోషించారని కందుల దుర్గేష్ తెలిపారు. ఆయన రూపొందించిన నిఘంటువు తెలుగు పదాల అర్థాలు, ప్రయోగాలు తెలుసుకోవడానికి నేటికీ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని పేర్కొన్నారు. భాషను కేవలం మాట్లాడటానికే పరిమితం చేయకుండా దాని పద సంపదను భవిష్యత్ తరాలకు అందించేందుకు బ్రౌన్ చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయమన్నారు.తెలుగు సాహిత్యంలోని అనేక రచనలు, గ్రంథాల పరిరక్షణకు కూడా బ్రౌన్ కృషి చేశారని మంత్రి గుర్తుచేశారు. పాత తాళపత్ర గ్రంథాలు, సాహిత్య రచనలను సేకరించి భద్రపరచడంలో ఆయన చూపిన ఆసక్తి తెలుగు సాహిత్యానికి ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు. భాషా సంపదను కాపాడుకోవడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా పరిరక్షించుకున్నట్లవుతుందని వివరించారు. ప్రస్తుత తరాలు మాతృభాష తెలుగు ప్రాధాన్యాన్ని గుర్తించి, దాని అభివృద్ధికి కృషి చేయాలని కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. తెలుగు భాషను మాట్లాడటంతో పాటు చదవడం, రాయడం, సాహిత్యాన్ని అధ్యయనం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సి.పి. బ్రౌన్ వంటి మహనీయుల సేవలను స్మరించుకుంటూ మన సాహితీ సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

సోనియా గాంధీ జీవితంపై 544 పేజీల పుస్తకం

న్యూఢిల్లీ, రాజధాని వాయిస్: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జీవితానికి సంబంధించిన వ్యక్తిగత, రాజకీయ అంశాలతో కూడిన 544 పేజీల పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో పాఠకుల ముందుకు వచ్చినట్లు ప్రచురిత సమాచారం వెల్లడిస్తోంది. రాజీవ్ గాంధీతో తొలి పరిచయం, వారి మధ్య ప్రేమ, వివాహం, కుటుంబ జీవితం, భారతదేశంతో తనకున్న అనుబంధం వంటి అనేక అంశాలను ఇందులో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వ్యక్తిగత జీవితంలో ఎదురైన సవాళ్లు, కుటుంబానికి సంబంధిం చిన అనుభవాలు, రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న ఒడిదొడుకులకు కూడా రచనలో చోటు కల్పించినట్లు సమాచారం. ప్రచురణకర్తల వివరాల ప్రకారం, ఈ పుస్తకం నవంబర్ 10న భారత్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ విడుదలైంది. 1965లో ఇంగ్లండ్‌లోని కేంబ్రిడ్జ్‌లో విద్యనభ్యసిస్తున్న సమయంలో రాజీవ్ గాంధీతో సోనియాకు పరిచయం ఏర్పడటం, ఆ పరిచయం ప్రేమగా మారడం, అనంతరం భారత్‌కు వచ్చి నెహ్రూ--గాంధీ కుటుంబంలో భాగం కావడం వంటి పరిణామాలను ఆమె ఇందులో వివరించినట్లు పుస్తక పరిచయం పేర్కొంటోంది.

రైతుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటి విరాళం

కేడీసీసీ బ్యాంకు తరపున చెక్కు అందజేత
సీఎం చంద్రబాబును కలిసిన చైర్మన్ నెట్టెం రఘురాం
తుఫాన్లతో పంట నష్టపోయిన రైతులకు అండగా విరాళం
బ్యాంకు ప్రతినిధులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు



అమరావతి, రాజధాని వాయిస్: తుఫాన్ల ప్రభావంతో పంట లు నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆ బ్యాంకు తరపున రూ.కోటి విరాళాన్ని అందించింది. బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి విరాళాన్ని అందజేశారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులకు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ మొత్తాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తుఫాన్ల కారణంగా పంటలు దెబ్బతిని ఆర్థికంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు ఈ విరాళం ఉపయోగపడనుంది. కేడీసీసీ బ్యాంకు కు చెందిన ఉమ్మడి ప్రయోజన నిధి నుంచి ఈ మొత్తాన్ని ముఖ్యమ ంత్రి సహాయ నిధికి అందించినట్లు నెట్టెం రఘురాం వివరించారు. విపత్తుల సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు .రైతుల సంక్షేమం కోసం సహకార బ్యాంకు అందించిన విరాళంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలిచే ఉద్దేశంతో రూ.కోటి అందించిన బ్యాంకు ఛైర్మన్, పాలకవర్గం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు సహాయం అందించడంలో వివిధ సంస్థలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావడం అభినం దనీయమని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. పంట నష్టంతో ఆదాయం కోల్పోయిన రైతులకు సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి వచ్చిన విరాళాలు తోడ్పడనున్నాయి. సహకార రంగ సంస్థలు రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందనే అంశం ఈ కార్యక్రమం ద్వారా మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని కలిసి విరాళం అందజేసిన సందర్భంగా వారు కూడా రైతుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై పాల్గొన్నారు. తుఫాన్లతో నష్టపోయిన రైతులకు సహాయం అందించాలనే లక్ష్యంతో కేడీసీసీ బ్యాంకు తీసుకున్న నిర్ణయం సహకార రంగం సామాజిక బాధ్యతను చాటిందని సమావేశంలో పేర్కొన్నారు.

భారీ పెట్టుబడులకు కేబినెట్ పచ్చజెండా



ఏర్పాటు చేయనున్న పరిశ్రమకు అనుమతులు ఇచ్చింది. దీని ద్వారా 2,300 ఉద్యోగాలు కల్పించనున్నారు. భీమిలిలో అమానం సంస్థ ఏర్పాటు చేయనున్న 512 మెగావాట్ల సామర్థ్యం కలిగిన హరిత సమీకృత కృత్రిమ మేధ డేటా కేంద్రానికి ఆమోదం తెలిపింది. రూ.31,387 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. భోగాపురంలో రిలయన్స్ కృత్రిమ మేధ డేటా కేంద్రానికి భూముల బదలాయింపు ప్రతిపాదనకూ అనుమతి ఇచ్చింది. రావలి స్పిన్నర్స్ పరిశ్రమ విస్తరణకు రూ.236.92 కోట్ల పెట్టుబడితో అనుమతులు మంజూరు చేయగా, 1,569 మందికి ఉపాధి అవకాశాలు కలగను న్నాయి. విజయవాడలో రోజుకు 1,023 టన్నుల చెత్తను శుద్ధి చేస్తూ 15 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే వ్యర్థాల నుంచి విద్యుత్తు తయారీ కేంద్రానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకోసం జెన్‌కోకు చెందిన 5.50 ఎకరాల భూమిని విజయ వాడ నగరపాలక సంస్థకు ఉచితంగా బదలాయించనున్నారు. రాథీ గ్రీన్ ఎనర్జీ, న్యూల్యాండ్ ల్యాబ్స్ సంస్థలకు ప్రోత్సాహకాలు మంజూరు చేసే ప్రతిపాదనలకూ ఆమోదం తెలిపింది. గ్రీన్‌కో సౌర విద్యుత్తు ప్రాజెక్టు సామర్థ్యాన్ని 500 మెగావాట్ల నుంచి 1,500 మెగావాట్లకు పెంచేందుకు అనుమతించింది. రాష్ట్రంలో సంపీడిత జీవవాయువు కేంద్రాల ఏర్పాటుకూ పచ్చజెండా ఊపింది. చిన్న తరహా మాడ్యులర్ అణు రియాక్టర్ల సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అణు విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు అనుమతించే అంశంపై నిర్ణయం తీసుకుంది. పోలీసు వ్యవస్థలో భాగంగా మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా సంచాలక విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డీజీపీ పరిధిలో పనిచేసే ఈ విభాగానికి ఐజీ స్థాయి అధికారి సంచాలకు డిగా వ్యవహరించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రధాన సన్నిధి యాదవ, అదనపు సన్నిధి యాదవ పోస్టుల ఏర్పాటు కు ఆమోదం తెలిపింది. దేవాదాయ శాఖ శిల్ప విభాగంలో ప్రధాన స్థపతి పోస్టును మంజూరు చేసింది. సెంబ్‌కార్ప్ సంస్థకు సంబ ంధించిన రూ.48.73 కోట్ల ఏకకాల పరిష్కార ప్రతిపాదనను షరతులతో క్రమబద్ధీకరించింది. మొత్తంగా పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, విద్యుత్తు, పరిపాలనా రంగాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంచే దిశగా మంత్రివర్గం పలు నిర్ణయాలు తీసుకుంది.

పెద్ద గనగలవానిపేట తీరంలో ఘటన

శ్రీకాకుళం, రాజధాని వాయిస్: : శ్రీకాకుళం జిల్లాలోని పెద్ద గనగలవానిపేట సముద్ర తీరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. సముద్రంలో స్నానం చేసేందుకు వెళ్లిన ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ఇద్దరు గల్లంతయ్యారు. సెల్ఫీ తీసుకుంటున్న సమయంలో అలల ఉద్ధృతికి సముద్రంలో కొట్టుకుపోయినట్లు సమాచారం. ఈ ఘటనతో తీర ప్రాంతంలో విషాదం నెలకొంది. సరదాగా సముద్ర తీరానికి వెళ్లిన విద్యార్థుల్లో ఇద్దరు తిరిగి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఐదుగురు విద్యార్థులు కలిసి సముద్రంలో స్నానం చేసేందుకు వెళ్లినట్లు తెలిసింది. ఈ క్రమంలో సెల్ఫీ తీసుకుంటుండగా ఇద్దరు విద్యార్థులు సముద్రంలో గల్లంత య్యారు. మిగిలిన ముగ్గురు సురక్షితంగా బయటపడినట్లు సమాచారం. గల్లంతైన వారిని మణి, మనోజ్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, సంబంధిత సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. సముద్రంలో గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు ప్రారంభించారు.గాలింపు చర్యల్లో భాగంగా మణి మృతదేహాన్ని గుర్తించి వెలికితీసినట్లు సమాచారం. మరో విద్యార్థి మనోజ్ ఆచూకీ ఇంకా లభించలేదు. అతడి కోసం సముద్రంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మనోజ్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుండగా, మణి మృతితో అతడి కుటుంబంలో విషాదం నెలకొంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, విద్యార్థులు సముద్రంలోకి వెళ్లిన పరిస్థితులపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.నాగావళి నది సముద్రంలో కలిసే సంగమ ప్రాంతం వద్ద ఇటీవలి కాలంలో వరుసగా జల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. గత 15 రోజుల్లోనే పది మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికంగా వెల్లడవుతోంది. ఈ ప్రాంతంలో సముద్రపు అలలు, నీటి ప్రవాహాల తీవ్రతను అంచనా వేయకుండా నీటిలోకి దిగడం ప్రమాదకరంగా మారుతోంది. ముఖ్యంగా యువత సెల్ఫీలు, సరదా కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం ప్రాణాల మీదకు తెస్తోంది. సముద్ర తీరాలకు వెళ్లేవారు అక్కడి పరిస్థితులను ముందుగా తెలుసుకోవాలని, హెచ్చరికలు ఉన్న ప్రాంతాల్లో నీటిలోకి దిగకూడదని సూచిస్తున్నారు. అలల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు స్నానం చేయడం, లోతైన ప్రాంతాలకు వెళ్లడం, సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రదేశాల్లో నిలబడటం ప్రాణాపాయానికి దారితీయవచ్చు. తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలను పెంచడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మరో విద్యార్థి మనోజ్ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది.

బెనిడోర్మ్ ఓపెన్ విజేత లలిత్ బాబు

స్పెయిన్‌లో జరిగిన పోటీల్లో స్వర్ణ పతకం
ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో పోటీపడి టైటిల్ కైవసం
విజయవాడలో మంత్రి కొల్లు రవీంద్రతో భేటీ
మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని ఆకాంక్ష



విజయవాడ, రాజధాని వాయిస్: స్పెయిన్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక బెనిడోర్మ్ ఓపెన్ చెస్ పోటీల్లో విజేతగా నిలిచి స్వర్ణ పతకం సాధించిన భారత గ్రాండ్‌మాస్టర్ లలిత్ బాబు విజయవాడలో మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో తన అంతర్జాతీయ విజయాన్ని ఆయనతో పంచుకున్నారు. ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో తలపడి ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను సొంతం చేసుకోవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.బెనిడోర్మ్ ఓపెన్ చెస్ పోటీల్లో లలిత్ బాబు ప్రదర్శించిన ప్రతిభకు ప్రశంసలు లభించాయి. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలకు చెందిన ఆటగాళ్లతో పోటీపడి విజయం సాధించడం భారత చెస్ క్రీడకు గర్వకారణమని మంత్రి అభిప్రాయపడ్డారు. పోటీల్లో విజేతగా నిలిచి స్వర్ణ పతకాన్ని అందుకోవడం ద్వారా దేశానికి గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. చదరంగంలో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి నిరంతర సాధన, ఏకాగ్రత, వ్యూహరచన ఎంతో అవసరం. ప్రత్యర్థుల ఎత్తుగడలను ముందుగానే అంచనా వేస్తూ సరైన సమయంలో నిర్ణయాలు తీసుకోవడం ఈ క్రీడలో కీలకమని క్రీడా రంగ నిపుణులు చెబుతుంటారు. ఈ లక్షణాలతోనే లలిత్ బాబు అంతర్జాతీయ వేదికపై విజయం సాధించారని మంత్రి కొనియాడారు.ఈ సందర్భంగా లలిత్ బాబుకు అభినందనలు తెలిపిన కొల్లు రవీంద్ర, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని కోరారు. క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడం, వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ప్రాధాన్యమని పేర్కొన్నారు. అంతర్జాతీయ చెస్ పోటీల్లో లలిత్ బాబు సాధించిన ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చే అంశంగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా చెస్‌పై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి విజయాలు కొత్తతరం ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంపొందిస్తాయి. రాబోయే పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

పంచాయతీ ఎన్నికలకు కూటమి సమాయత్తం

విజయవాడ, రాజధాని వాయిస్: రాబోయే పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి ఐక్యంగా ముందుకు సాగాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్ర దేశ్ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని ఐవీ ప్యాలెస్‌లో మంగళ వారం పంచాయతీ ఎన్నికల సమాయత్త సమావేశం నిర్వహిం చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పురందేశ్వరి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులను ఈ సందర్భంగా అభినందించారు.ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు తమ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. స్థానికంగా పార్టీ బలోపేతానికి ఎన్నికల్లో సాధించిన విజయాలు దోహదపడతాయని సమావేశంలో నేతలు పేర్కొన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి పార్టీల మధ్య సమన్వయం అత్యంత ముఖ్యమని పురందేశ్వరి అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో పనిచేయాలని పిలుపుని చ్చారు. మూడు పార్టీల మధ్య ఎలాంటి సమన్వయ లోపాలకు తావులేకుండా ముందస్తు చర్చలు, పరస్పర అవగాహనతో ఎన్నికల కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

శస్త్రచికిత్స విజయవంతం

బెంగళూరు, రాజధాని వాయిస్: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజుకు బెంగళూరులోని కిమ్స్ ఆసుపత్రిలో పారాథైరాయిడెక్టమీ శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన శస్త్రచికిత్సలో ఒక పారాథైరాయిడ్ గ్రంథిని తొలగించినట్లు తెలిపారు. తరచూ కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి ఈ గ్రంథిలోని సమస్యే ప్రధాన కారణమని వైద్యులు గుర్తించినట్లు వివరించారు.తనకు తరచూ మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఎదురవుతోందని, దీనికి అసలు కారణాన్ని గుర్తించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు రఘురామకృష్ణరాజు తెలిపారు. పరీక్షల అనంతరం పారాథైరాయిడ్ గ్రంథిలో సమస్య ఉన్నట్లు గుర్తించారని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు ఆ గ్రంథిని తొలగించేందుకు శస్త్రచికిత్స చేయించు కున్నట్లు వెల్లడించారు. బెంగళూరులోని కిమ్స్ ఆసుపత్రిలో ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ సందీప్ నాయక్ ఆధ్వర్యంలో ఈ చికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం కోలుకుంటున్నానని రఘురామకృష్ణరాజు తన సందేశంలో పేర్కొన్నారు. వైద్య బృందం అందించిన చికిత్స, పర్యవేక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.దేవుడి కృప, వైద్యుల అద్భుతమైన సేవలు, తన శ్రేయోభిలాషులు, స్నేహితులు అందించిన శు భాకాంక్షలు, ప్రార్థనల వల్ల ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుపడుతోందని తెలిపారు. తన ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందుతున్న వారికి ఈ సమాచారాన్ని తెలియజేస్తూ సందేశం పంపించారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రఘురామకృష్ణరాజు స్వయంగా తన ఆరోగ్య పరిస్థితిని వెల్లడించడంతో ఆయన శ్రేయోభి లాషులకు సమాచారం అందింది. తరచూ ఎదురవుతున్న మూత్రపిండాల్లో రాళ్ల సమస్యకు కారణమైన పారాథైరాయిడ్ గ్రంథిని తొలగించినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు తెలిపారు.

యవనబోయిన తేజాకు డాక్టరేట్ ప్రధానం



తిరుపతి, రాజధాని వాయిస్: : శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో యవన బోయిన తేజ ఏ కంటెక్స్టెల్ హెల్త్ సూపరేటివ్ ట్రేమ్ వర్క్ అఫ్ బ్రెయిన్ ట్యూమర్ ప్రిడిక్షన్ యూజింగ్ జెన్ ఎక్స్ప్రెషన్ అనాలసిస్ అనే అంశంపై పరిశోధనలు కంప్యూటర్ సైన్స్ విభాగంలో చేశారు. తేజ ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వై రవి కుమారుడు. ఆయన చేసిన పరిశోధనలకు గాను వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినర్ రాజమాణిక్యం తేజా కు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. తేజ ప్రొఫెసర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు యవ్వనబోయిన తేజను పలువురు ప్రొఫెసర్లు సన్నిహితులు స్నేహితులు బంధువులు అభినందించారు. అలాగే తన కుమారుడు తేజ డాక్టరేట్ సాధించడం పట్ల ఏఎస్ఐ వై రవి ఆనందాన్ని వెలబుచ్చారు. పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది కుమారుడు తేజ డాక్టరేట్ సాధించడం పట్ల అభినందనలతో ముంచెత్తారు.

రేణిగుంట రైల్వే యార్డు ఆధునీకరణ పనులపై కలెక్టర్‌తో చర్చించిన గుంతకల్ సీనియర్ డీసీఎం సత్యనారాయణ

- 73 రైళ్లు దారి మళ్లింపు -- 36 రైళ్లు రద్దు



తిరుపతి, రాజధాని వాయిస్: రేణిగుంట రైల్వే యార్డు ఆధునీకరణ పనులు, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ (EI) వ్యవస్థ ఏర్పాటు నేపథ్యంలో ప్రయాణికులు, వ్యాపారస్తులకు కలగనున్న అసౌకర్యాలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై గుంతకల్ డివిజన్ సీనియర్ అధికారి సత్యనారాయణ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఐఏఎస్‌తో సమావేశమై వివరించారు.రేణిగుంట రైల్వే యార్డు ఆధునీకరణ పనులను 2026 నవంబర్ 10 నుంచి డిసెంబర్ 27 వరకు మొత్తం 48 రోజుల పాటు మూడు దశల్లో చేపట్టనున్నారు. ఈ పనుల కారణంగా 73 రైళ్లను దారి మళ్లించడంతో పాటు, 36 రైళ్లను పూర్తిగా రద్దు చేయనున్నారు.ఈ మార్పుల వల్ల ప్రయాణికులు, గూడ్స్ వ్యాపారులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అదనంగా మరో రెండు ప్లాట్‌ఫామ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు.ఈ సందర్భంగా యార్డు ఆధునీ కరణ పనుల వివరాలు, రైళ్ల రాకపోకల్లో మార్పులు, సరుకు రవాణాపై ప్రభావం, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి కలెక్టర్‌కు వివరించారు. అలాగే గూడ్స్ వ్యాపారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వారి సమస్యలు, సూచనలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టారు.రైల్వే మౌలిక సదుపా యాల అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు ప్రయాణికులు, వ్యాపారస్తులు రైల్వే శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.గమనిక: రైళ్ల రద్దు, దారి మళ్లింపు, పాక్షిక రద్దుకు సంబంధించిన పూర్తి వివరాలు అనుబంధంలో పొందుపరిచారు.

తిరుపతి రణధీరపురం ఎంపీటీసీగా తుంటి సుమలత



తిరుపతి, రాజధాని వాయిస్: తిరుపతి మంగళంలోని రణధీర్ పురం పంచాయతీ వైయస్సార్సీపి ఎంపీటీసీగా తుంటి సుమలత విజయం సాధించారు. కూటమి అధికారంలో ఉన్నప్పటికీ టిడిపితో పోటాపోటీ పడి ఎంపీటీసీగా తుంటి సుమలత 166 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తుంటి సుమలతతో పాటు ఆమె భర్త తుంటి సుధా యాదవ్ కు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి అసెంబ్లీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, తిరుపతి రూరల్ జెడ్పిటిసి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తుంటి సుమలత మాట్లాడు తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తాన ని, తన విజయానికి సహకరించిన రణధీరపురం ప్రజలకు, వైసిపి పార్టి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిడిపిఓ జ్యోతి

ఆటపాటలతోనే చిన్నారులకు విద్యాబోధన



పుత్తూరు, రాజధాని వాయిస్: చిన్నారుల్లో పోషకాహారంతో పాటు విద్యా ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా పుత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 'పోషణ్ భీ పఢాయా భీ -- రౌండ్ 2' శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీఓ ఎన్. జ్యోతి మార్గదర్శకత్వంలో ప్రారంభించారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం, ఆటల ద్వారా విద్యాబోధన, వయస్సుకు తగిన అభివృద్ధి, ఇంటి వద్ద చేపట్టాల్సిన విద్యా కార్యకలాపాలపై శిక్షణ ఇచ్చారు. పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా గృహ సందర్శనల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పి. సంధ్య, బి. గీతాంజలి, డి. శ్రీదేవి, ఎం. అనిత, టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ బి. సంతోషి, బీపీసీ ఎన్. అశోక్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య గొంతుకను నులిమేస్తున్న కూటమి ప్రభుత్వం!

ఆంధ్రా యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులకు క్రమశిక్షణా రాహిత్య నోటీసులు ఇవ్వడం దారుణం:- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగత్ రవి



తిరుపతి రాజధాని వాయిస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థి సంఘాల నాయకులపై అణచివేత తీవ్రతరమవుతోందని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలను అనుమతించకూడదనే విధంగా ప్రభుత్వం జీవో తీసుకొచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులతో పాటు ఇతర విద్యార్థి సంఘాల నాయకులకు క్రమశిక్షణా రాహిత్యం పేరుతో యూనివర్సిటీ అధికారులు నోటీసులు జారీ చేయడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి నోటీసులు, బెదిరింపులు, అణచివేత చర్యలకు ఎస్ఎఫ్ఐ నాయకులు భయపడరని స్పష్టం చేస్తూ, ఆంధ్రా యూనివర్సిటీ అధికారుల తీరును నిరసిస్తూ ఎస్వీయూ ప్రధాన గేటు ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగత్ రవి మాట్లాడుతూ.. 50 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఎస్ఎఫ్ఐ నాయకులను ఇలాంటి నోటీసులతో బెదిరించలేరని అన్నారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా పోరాడి ప్రధానమంత్రిని సైతం ప్రశ్నించిన చరిత్ర ఎస్ఎఫ్ఐకు ఉందని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా జరిగే ఇటువంటి చర్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవిత్ర, అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, వినోద్, యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు అనిత, నరసన్న, నాయకులు తిప్పేస్వామి, ప్రవీణ్, వర్షిణి, దీపిక, ప్రేమ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

డంప్ యార్డ్ సమస్య మూడు ప్రధాన పార్టీల పాపమే

గుంజపడుగు హరిప్రసాద్- జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రక్షణ సేన



కరీంనగర్, రాజధాని వాయిస్: కరీంనగర్ నగర పాలక సంస్థలో ఏళ్ల తరబడి అధికారాన్ని అనుభవించిన మూడు రాజకీయ పార్టీలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేక పోయాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు అన్నారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి, మొన్నటి వరకు నగర పాలక సంస్థలో అటు రాష్ట్రంలో అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ పార్టీకి కరీంనగర్ ప్రజల ఆరోగ్యం విషయం పట్టింపు లేదని ఈ కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు డంప్ యార్డ్ తరలింపు విషయంలో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తుందని వారు అన్నారు.కరీంనగర్ ప్రజలు మీకు ఓట్లు వేసింది మీ రాజకీయ ఆధిపత్యం కోసం కాదని ఆరోగ్యంతో కూడిన అభివృద్ధి కొరకు మిమ్మల్ని ఎన్నుకున్నారని ప్రజల ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తే ప్రజాక్షేత్రంలో మీకు తగిన గుణపాఠం తప్పదని డంప్ యార్డ్ సమస్య పరిష్కారమయ్యే వరకు తెలంగాణ రక్షణ సేన ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా కమిటీ సభ్యురాలు కొర్మి పద్మ, జిల్లా అధికార ప్రతినిధి కుతాడి శ్రీనివాస్, జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి పొన్నం శిరీష, జిల్లా వీ'దీజ అధ్యక్షా కార్యదర్శులు శ్రీరాముల రమేష్, దీటి రమేష్, బిసి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేణి రాజేందర్, జిల్లా సీనియర్ నాయకులు గర్నకుర్తి విద్యాసాగర్, యువజన విభాగం నాయకులు రాగతి సందీప్, నునుగొండ పవన్ తదితరులు ఉన్నారు.

డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి

- యూటీఎఫ్ కడప జిల్లా శాఖ వినతి



బద్వేలు నవంబర్ 10 డీఎస్సీ 2003 ఉపాధ్యాయులను పాత పెన్షన్ పరిధిలోనికి తీసుకువస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిన నేపథ్యంలో డీఈఓ కార్యాలయంలో 2003 డిఎస్సి ఉపాధ్యాయుల సౌకర్యార్థం ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డిఈఓ ను కోరారు.సోమవారం సాయంత్రం కడప జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధించటం కొరకు సుదీర్ఘకాలంగా అలుపెరగని పోరాటాలు చేశామని అందుకు అనుగుణంగానే న్యాయబద్ధమైన సమస్యను ప్రభుత్వం ఇప్పటికి పరిష్కరించిందని తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ నుండి పాత పెన్షన్ విధానంలోకి 2003 డిఎస్సి ఉపాధ్యాయులు మారే సందర్భంలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను త్వరితగతిన అమలుపరచడానికి డీఈఓ కార్యాలయం నందు ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 500 పైబడి ఉపాధ్యాయులు పాత పెన్షన్ పరిధిలోకి వస్తున్నారని, వారందరికీ అవసరమైన సమాచారాన్ని వేగవంతంగా అందించడానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా తెలిపారు.ప్రభుత్వం 15 రోజులు మాత్రమే గడువును నిర్దేశించి వన్ టైం ఆప్షన్ ఇచ్చిందని, ఈ గడువు లోపల ఉపాధ్యాయులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కావలసిన సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వై రవికుమార్ జిల్లా కార్యదర్శి ఏడి దేవదత్తం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం బాబు, ఆర్ సుబ్రహ్మణ్యం, కే వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో ప్రముఖ వైద్య నిపుణుల సేవలకు పెద్దపీట

శ్రీ వారి వైద్య సేవ ద్వారా ప్రముఖ ఈఎన్‌టీ వైద్య నిపుణుడు డాక్టర్ వి. సురేష్ బాబుతో మూడు రోజుల పాటు ప్రత్యేక వైద్య సేవలు



తిరుపతి రాజధాని వాయిస్: : స్విమ్స్‌లో వైద్య సేవల నాణ్యతను పెంపొందించడంతో పాటు వైద్య విద్య, పరిశోధన రంగాలను బలోపేతం చేయడానికి సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ గుడారు జగదీష్ ప్రత్యేక చొరవతో పలు కార్యక్రమాలు చేపడుతు న్నారు. ఇందులో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వారి వైద్య సేవా కార్యక్రమం ద్వారా ప్రముఖ వైద్య నిపుణుల సేవలను రోగులకు, వైద్య విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.ఈ క్రమంలో విశాఖపట్నంలోని నారాయణ మెడిసిటీ ఆసుపత్రి కన్సల్టెంట్ ఈఎన్‌టీ వైద్య నిపుణులు డాక్టర్ వి. సురేష్ బాబు నవంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్విమ్స్‌లో స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఈఎన్‌టీ విభాగంలో ఓపీ సేవలు నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు, సంప్రదింపులు అందించడంతో పాటు అవసరమైన వారికి ప్రత్యేక శస్త్రచికిత్సలు నిర్వహించారు. అలాగే స్విమ్స్‌లో ఎంబీబీఎస్ వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక బోధనా తరగతులు నిర్వహించి తన వైద్య అనుభవాన్ని పంచుకున్నారు.

42 సంవత్సరాలకు పైగా వైద్య అనుభవం

డాక్టర్ వి. సురేష్ బాబు ఈఎన్‌టీ వైద్య రంగంలో 42 సంవత్సరాలకు పైగా విశేష అనుభవం కలిగి ఉన్నారు. 1982లో గుంటూరు మెడికల్ కళాశాల నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసి, 1989లో చండీగఢ్‌లోని ప్రతిష్ఠాత్మక PGIMER నుంచి ఈఎన్‌టీలో ఎంఎస్, అదే ఏడాది డీఎన్‌బీ (DNB) అర్హత సాధించారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్స, శస్త్రచికిత్సల్లో విశేష నైపుణ్యం కలిగిన ఆయన ప్రస్తుతం నారాయణ మెడిసిటీలో కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నా రు.ఈ కార్యక్రమంలో ఈ.ఎన్.టి విభాగాధిపతి. ప్రొఫెసర్ డా. ఎస్.బి. అమర్‌నాథ్, డా. పి. భాను ప్రదీప్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. ప్రత్యూష అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్. సుష్మ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఐ. సాయి మౌర్య అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శ్రీ విద్య సీనియర్ రెసిడెంట్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త బోధనం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్



రాజుపాలెం.నవంబర్ 10 రాజధాని వాయిస్: పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, సత్తెనపల్లి డీఎస్పీ చైతన్య పర్యవేక్షణలో రాజుపాలెం మండలం,కొత్త బోధనం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ తనిఖీల్లో సరైన వాహన పత్రాలు లేని 19 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎలాంటి గొడవలు, వివాదాలు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ సిఐ కిరణ్,పట్టణ సిఐ ప్రభాకర్, అచ్చంపేట సిఐ హరిబాబు, రాజుపాలెం ఎస్సై మణి కృష్ణ, సత్తెనపల్లి సబ్ డివిజన్ ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నిర్ణయం అభినందనీయం కౌన్సిలర్ అంబటి మల్లి



దాచేపల్లి. నవంబర్ 10రాజధాని వాయిస్: రాజకీయ నాయకుల వ్యక్తిగత, కుటుంబ విషయాల్లో కలుగజేసుకోకూడదని, సామాజిక మాధ్యమాలలో వాటిపై ప్రచారం నిర్వహించకూడదని అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అధినేతలు వారి యొక్క నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం పట్ల జనసేన పార్టీ తరుపున స్వాగతిస్తున్నామని పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణ కౌన్సిలర్,జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి అంబటి మల్లి తెలిపారు.ఈ విధానాన్ని జనసేన పార్టీ కూడా అవలంబిస్తుందని,సరికొత్త విధానానికి నాంది పలికిన ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని దీని పట్ల పూర్తి సమర్థత వ్యక్తం చేస్తున్నామని ఓ ప్రకటనలో తెలియజేశారు.రాష్ట్రంలో ప్రముఖ రాజకీయ పార్టీలు తీసుకున్న ఈ సందేశాత్మకమైన నిర్ణయం సానుకూల, ఆరోగ్యకరమైన,రాజకీయ విధానాలకు పునాది వేస్తుందని భావిస్తున్నామన్నారు.

బొప్పాయి సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలి డాక్టర్ వి. సైదా నాయక్



పిడుగురాళ్ల.నవంబర్ 10రాజధాని వాయిస్: మండలం లోని జూలకల్లు గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో బొప్పాయి సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గురజాల మండలం జంగమ హేశ్వరపురంలోని అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ వి. సైదా నాయక్ పాల్గొని బొప్పాయి సాగులో పాటించాల్సిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.బొప్పాయి పంట తక్కువ కాలంలో అధిక దిగుబడులు అందించే ముఖ్యమైన వాణిజ్య ఉద్యాన పంట అని, పోషక విలువలు అధికంగా ఉండటంతో మార్కెట్లో మంచి డిమాండ్ కలిగి ఉందని తెలిపారు.బొప్పాయి పంటలో వైరస్ తెగుళ్లు, పిండి నల్లి, తెల్లదోమ వంటి చీడపీడలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వీటిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా వైరస్ వ్యాప్తిని నివారించేందుకు తోటలో కలుపు మొక్కలను తొలగించడం, తెగులు సోకిన మొక్కలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం, తెల్లదోమ వంటి వాహక పురుగుల నియంత్రణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం అవసరమని తెలిపారు. ఉద్యాన అధికారి అంజలీ బాయి మాట్లాడుతూ బొప్పాయి సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు వంశీ, అరుణ స్వరూప, రైతులు పాల్గొన్నారు.

పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటు

ఫలించిన మంత్రి సవిత కృషి
2 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం
ఐటీఐ ఏర్పాటుతో స్థానిక యువతకు ఎంతో మేలు
కియా, అనుబంధ పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
సీఎం చంద్రబాబుకు,
మంత్రిమండలికి మంత్రి సవిత ధన్యవాదాలు



అమరావతి.నవంబర్ 10 రాజధాని వాయిస్ : జిల్లా యువతకు మేలు కలిగేలా మంత్రి సవిత చేసిన కృషి ఫలించింది. పెనుకొండలో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు రెండు ఎకరాలు కేటాయిస్తూ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని మంత్రిమండలి సమావేశం నిర్ణయం తీసుకుంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా పెనుకొండ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1245-1లో ఉన్న రెండు ఎకరాల భూమిని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు కేటాయించనున్నారు. ఐటీఐ కళాశాల ఏర్పాటుతో పదో తరగతి పూర్తి చేసుకున్న యువతకు వృత్తి, సాంకేతిక పరమైన విద్య అందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల కియా, దాని అనుబంధ పరిశ్రమలతో పాటు ఇతర పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కళాశాల ఏర్పాటుతో పెనుకొండ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల విద్యార్థులకు సాంకేతిక విద్య, వృత్తి విద్య లో శిక్షణ పొందే అవకాశం లభించనుందని మంత్రి సవిత తెలిపారు.

స్థానికంగానే ఉద్యోగావకాశాలు

ఐటీఐ ఏర్పాటుతో వృత్తి, సాంకేతిక విద్య అభ్యసించే విద్యార్థులకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండలో కియా, దాని అనుబంధ పరిశ్రమలు విస్తృతంగా ఏర్పాటువుతున్నాయన్నారు. ఆయా పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన ఉద్యోగుల అవసరం ఉందన్నారు. ఐటీఐ శిక్షణ పొందిన విద్యార్థులకు ఆ పరిశ్రమల్లో సులభంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఎంతో మేలు కలుగునుందన్నారు. 2029 నాటికి 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఎన్నికల హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు, ఇతర సహచర మంత్రివర్గ సభ్యులకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పేద విద్యార్థుల పీజీ కలలకు కూటమి సర్కారు గండి

విజయవాడ, రాజధాని వాయిస్: : ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పీజీ సీట్లను భర్తీ చేసేందుకు PG సెట్ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి. వలరాజు, బండెల నాసర్ జీ తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో మిగిలిపోయిన పీజీ సీట్లకు వెంటనే స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలనీ పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించి పీజీ చదివే పరిస్థితి లేదని ప్రభుత్వ యూనివర్సిటీల్లో చదువుకోవాలనే ఆశతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించకపోవడం తీవ్ర అన్యాయమని వారు అన్నారు.

ఒకవైపు ప్రభుత్వ యూనివర్సిటీల్లో సీట్లు ఖాళీగా ఉంటే మరోవైపు పీజీ చదవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు అడ్మిషన్లు లేక చదువులకు దూరమవుతున్నారని ఇది ప్రభుత్వ విద్యారంగంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రచారానికే పరిమితమవుతున్నారా అంటూ ప్రశ్నించారు.

యూత్ పార్లమెంట్ - యువతలో నాయకత్వానికి వేదిక కె. వెంకట్ ఉజ్వల్



మంగళగిరి.నవంబర్ 10రాజధాని వాయిస్ :యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, దేశాభివృద్ధిపై అవగాహన పెంపొందించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ గుంటూరు శాఖ, ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం ఆంధ్రప్ర దేశ్ సంయుక్తంగా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2027 జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహించాయి. ముందుగా మేరా యువ భారత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు కె. వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ, యువతలో ప్రతిభ వెలికితీత, నాయకత్వ అవకాశాలు, దేశ నిర్మాణంలో భాగస్వామ్యమే మేరా యువ భారత్ లక్ష్యమని, వికసిత్ భారత్ సాధనలో యువత కీలక మన్నారు. ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.హెచ్. సతీష్ కుమార్ మాట్లాడుతూ, యూత్ పార్లమెంట్ యువతకు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు అభిప్రాయ వ్యక్తీకరణకు, ప్రజాస్వామ్యంపై అవగాహనకు మంచి వేదిక అన్నారు. మేరా యువ భారత్ గుంటూరు ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. డా.ఆర్ ప్రేమ్ కుమార్ అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా బి. రేవతి, డా. బిల్లా కిరణ్ కుమార్, డా. రంజనా మెహతా, జి. వేణుగోపాల్, డా. మంగళంపల్లి కిరణ్ వ్యవహరించారు. యువత పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా యూత్ పార్లమెంట్ వేదికగా తమ ఆలోచనా సామర్థ్యాన్ని, వక్తృత్వ నైపుణ్యాలను, నాయకత్వ ప్రతిభను ప్రజాస్వామ్య విధానాలు, సమకాలీన అంశాలు వంటి అంశాలపై తమ అభిప్రాయాలను సమర్థవంతంగా వ్యక్తపరిచారు.

జనాభా గణన--2027ను పకడ్బందీగా నిర్వహించాలి: ఖాజావలి



గుంటూరు, రాజధాని వాయిస్: : జనాభా గణన--2027 రెండో దశ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి అధికారులకు సూచించారు. గుంటూరు కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో నవంబర్ 9, 10 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జనాభా గణన దేశ భవిష్యత్తు ప్రణాళికలకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందని, ఈ ప్రక్రియలో ప్రతి వివరాన్ని బాధ్యతాయుతంగా నమోదు చేయాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జనాభా గణన ప్రక్రియలో సేకరించే సమాచారం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందని ఖాజావలి పేర్కొన్నారు. ప్రజల వివరాలను సక్రమంగా సేకరించడం, వాటిని నిర్దేశిత విధానాల ప్రకారం నమోదు చేయడం, ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం అధికారుల బాధ్యత అని తెలిపారు. గణన సమయంలో ఎదురయ్యే సందేహాలను ముందుగానే నివృత్తి చేసుకుని, వివిధవిధానాలపై పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను సమయపాలనతో నిర్వహించాలని కోరారు.ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జనాభా గణన రెండో దశకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయానికి చెందిన ప్రసన్నకుమార్ శిక్షణ అందించారు. జిల్లా సమన్వయకర్తలు ఆదిలక్ష్మి, రమణ కూడా గణన విధానాలు, ప్రక్రియలో పాటించాల్సిన జాగ్రత్తలు, అధికారుల బాధ్యతలను వివరించారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణను ఏ విధంగా నిర్వహించాలి, ఖచ్చితత్వాన్ని ఎలా నిర్ధారించుకోవాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు.శిక్షణలో పాల్గొన్న తహసీల్దార్లు, ఇతర అధికారులు గణన ప్రక్రియకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి వివరాన్ని నిర్ధారించుకున్న తర్వాతే నమోదు చేయాలని శిక్షకులు సూచించారు. గణన విధానాల్లో మార్పులు, అధికారులకు కేటాయించిన విధులు, సమాచార సేకరణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. శిక్షణ ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని విధుల నిర్వహణలో ఉపయోగించుకోవాలని సూచించారు. జనాభా గణన--2027 విజయవంతం కావాలంటే జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విధానాలను ఆచరణలో పెట్టి, తప్పులు లేకుండా గణన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

విజయవాడ గుణదల--నున్న రోడ్డులో స్థానికుల నిరసన
మహిళలు, బాలికలకు ఇబ్బందులు
ఎదురవుతున్నాయని ఆవేదన
మద్యం దుకాణాన్ని మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్
ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి



విజయవాడ, రాజధాని వాయిస్: : నివాస గృహాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ విజయవా డలోని గుణదల--నున్న రోడ్డు ప్రాంతవాసులు ఆందోళనకు దిగారు. జనావాసాల మధ్య మద్యం విక్రయాలు కొనసాగడం వల్ల స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు రాకపోకలు సాగించే ప్రాంతంలో మద్యం దుకాణం ఉండటం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దుకాణాన్ని వెంటనే మూసివేయాలని లేదా నివాస ప్రాంతాలకు దూరంగా మరోచోటికి తరలించాలని డిమాండ్ చేశారు.గుణదల--నున్న రోడ్డులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం కారణంగా తమ రోజువారీ జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆరోపించారు. నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే సమయంలో ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, బాలికలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు అనువైన వాతావ రణం ఉండాలని, అందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఇలాంటి దుకాణాల ఏర్పాటుపై అధికారులు మరింత జాగ్రత్తగా వ్యవహరిం చాలని విజ్ఞప్తి చేశారు. మద్యం దుకాణాల నిర్వహణలో ప్రభుత్వ ఆదాయంతో పాటు ప్రజల భద్రత, స్థానిక పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆందోళనకారులు అభిప్రాయపడ్డారు. నివాస గృహాలకు సమీపంలో మద్యం దుకాణం ఉండటం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలిం చాలని కోరారు. దుకాణం కొనసాగింపుపై నిర్ణయం తీసుకునే ముందు పరిసర ప్రాంత ప్రజల అభ్యంతరాలను స్వీకరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యకు పరిష్కారం చూపడమే ప్రధాన ఉద్దేశంతో నిరసన వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ వ్యవహా రంపై సామాజిక మాధ్యమాల్లోనూ రాజకీయ విమర్శలు వ్యక్తమ య్యాయి. మద్యం దుకాణాల ఏర్పాటులో ప్రజల ప్రయోజనాల కంటే వ్యాపార ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రశ్నిస్తూ విమర్శనాత్మక వ్యాఖ్యలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే మద్యం దుకాణాల కేటాయింపులో అక్రమాలు జరిగాయనే ఆరోపణలకు సంబంధిం చిన ఆధారాలు అందుబాటులో లేవు. స్థానికుల అభ్యంతరాలు, దుకాణానికి సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలు వంటి అంశాలపై సంబంధిత అధికారుల వివరణ రావాల్సి ఉంది. ప్రజల నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుపై తలెత్తుతున్న అభ్యంతరాలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

అమరావతిలో పర్యావరణహిత ఇంధన వ్యవస్థ

అమరావతి, రాజధాని వాయిస్: : ప్రజారాజధాని అమరావతిలో పర్యావరణహిత ఇంధన వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్)తో కీలక అవగాహన ఒప్పందం (ఎంఓ యూ) కుదుర్చుకుంది. మంగళవారం ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఒప్పంద పత్రాలను సీఆర్డీఏ కమిషనర్ వి. విజయరామరాజు, ఐఓసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్టేట్ హెడ్ (టీఏపీఎస్ఓ) పీయూష్ మిట్టల్ పరస్పరం మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ ఎకనామిక్ డెవలప్‌మెంట్ విభాగం జాయింట్ డైరెక్టర్ అంజనా జేమ్స్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా అధునాతన హరిత ఇంధన మౌలిక వసతులను నగర మాస్టర్ ప్లాన్‌లోనే అంతర్భాగం చేయాలని సీఆర్డీఏ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగా పెట్రోలియం ఇంధనాలు, ఎల్ఎన్‌జీ, ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హ్యూయల్స్ రంగాల్లో అనుభవం కలిగిన ఐఓసీఎల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com